# 26 సెప్టెంబరు

## ఆంధ్ర చలన చిత్ర చరిత్రలో మరువరాని తేదీ

## నవ్యకళా మీరాబాయి విడుదల తేది

ప్రజా సౌఖ్యానికి, ప్రపంచశాంతికి, ప్రధానమైన ప్రేమ పరిణామాన్ని హృదయంగమంగా చిత్రిస్తుంది.

అన్నింటికీ ప్రధానం, ఆధారం ప్రేమే అని ఋజువు చేస్తుంది.

మీరా గానమాధుర్యం, బృందావన సౌందర్యం, యమునా విహారం మిమ్ముల ఆకర్షించి ఆనందాబ్ధి నోలలాడించి శాశ్వత సౌఖ్యాన్ని చేకూరుస్తుంది.

డైరెక్షన్, మ్యూజిక్ డైరెక్షన్
భీమవరపు నరసింహారావు




FOR TERRITORIAL RIGHTS APPLY TO:

**Navyakala Films Ltd.,**

1, Bishop Waller Avenue, Mylapore, Madras.

Distributors: SREE SITARAM PICTURES, Gandhinagar, BE[illegible]ADA.

# ముసలి పెండ్లిడ్ల ముచ్చట్లు:

—చిత్రగుప్తుడు.

## రాహూరు పెండ్లి.

ఆదివెలను తులాలంకారుడు 60 సం॥ శత వృద్ధుపు దువ్వూరు వెంచయ్య ఆ కేయుపకుడు 3 లేక వాకాడు వాస్తవ్యులు పెమ్మపల్లి పుల్లయ్య కూతురు 16 సం॥ బాలిక మెడలో బలవంతపు పుస్తె గట్టాడు. ఇదీగూడా వివాహమేనట!

వీరికి 50 సం॥ భార్య, 24 సం॥ కూతురు, షుమారు కొత్త పెండ్లికూతురి వయస్సుగల మనమరాలు ఉన్నారు.

ఈ పెండ్లి ప్రథమభార్యకు, కూతురికి, మనమరాలికి, అల్లుడికి, తల్లికి, చెల్లెలికి, మేనకోడలికి, బంధువులికీ, గ్రామస్థులికి, వారింట్లో వుండే పిల్లి, కోడి, కాకి, గేదె, వీటన్నిటికీగూడా యిష్టంలేదు.

అసలు పెండ్లికూతురు కన్నీటి ధార చేతనే పెండ్లి జరిగిందంటే చాలదా?

ఆ అమ్మాయిని భాగ్యతగా పెండ్లి చేసుకునే మేనమామ, యువకుడు, అందగాడు ఉన్నప్పటికి ఏం కర్మో యీ ముసలివాడికి కట్టిపెట్టారు తండ్రి అన్నదమ్ములు పాపం! తల్లి ఉంటే యీ ముసలి తొక్కును ఆరేరి బిడ్డ కంటితో నన్నా చూడనిచ్చేదా?

ఎందుకయ్యా! యీ ఘోరకృత్యాలు చూస్తూ మానవసంఘం బ్రతికి ఉండిమాత్రం?

శివ! శివా!!

★

## కుమ్మలతుప్పూరులో మరొక ఘోరం.

ఇక్కడ ధనవంతుడు, పలుకుబడి గల్లవాడు పెమ్మసాని రంగపనాయుడుగారు అనే కమ్మ దొర ఒకాయనున్నాడు. వీరికుమార్తె, 14 సం॥ నిండీ నిండని సుకుమారవతి, అందగత్తెను కొత్త మైరాఘనాశతో వేలూరు సంజీవప్పనాయుడుగారు అనే ముసలి పెండ్లికొడుక్కిచ్చి పెండ్లి చేస్తామని ప్రధానంగూడా జరిపారట.

పెండ్లి రేపోమాపో జరుగబోతున్నదని విని కమ్మయువకవర్గమంతా వేడి నిట్టూర్పులతో, జాలి కించే మేనుతో, వికారపు చిరునవ్వులతో, నిరాశాపూరిత హృదయంతో, రోషారుణిత నేత్రాలతో చూస్తున్నారు.

నేడు కమ్మసంఘం ఆంధ్రదేశంలో ఆదర్శప్రాయంగా ఉండాలని పరుగెత్తే ఈ శుభవేళ సమయంలో యీ ఘోర వివాహవార్త గొడ్డలిపెట్టుగా యుండగలదు.

ఓ కమ్మసంఘమా! యీలాంటి దారుణ వివాహాలకు స్వస్తి చెప్పాలంటే ముందుగా ఇట్టివారిని హెచ్చరించి వినకుంటే ఒక వాలంటీరు దళాన్ని పూనించి సత్యాగ్రహానికి సిద్ధపెట్టావంటే ఆనాడు యీలాంటి దారుణకృత్యాలు పరిసమాప్తి కాగలవు. అలా చేయడానికి నీచేతగాకపోతే జన్నా సంఘమనాదరి నీవుండడం ప్రజాభ్యుదయ నిరోధమే గాని లాభంలేదు. ఏమంటారు?

★

## పాత పెళ్లి ముచ్చట.

ఈ మధ్యనే ఆంధ్రదేశంలో మరో ముసలి పెండ్లికొడుక్కు పెండ్లి జరిగింది. అమ్మాయికి 14 ఏండ్లు. ఆమె షోగ్గా ఉండాలని లోలాకులు, వేలాడేజడ, దానిలో రిబ్బను, యివి వేసుకుంటే ఆ ముసలి పెండ్లికొడుక్కు నచ్చటంలేదట. తన వయస్సు మూడింగినే ఆమెను తయారు చేయాలని సంకల్పమట. అందుకు ఆమెను లోలాకులు పెట్టుకోవద్దని, జడ వేసుకోవద్దని, ముస్నగు అంతరంగిక విషయాల్లో అడ్డు పెడుతున్నాడని, ఈవిధంగా జిన్నాసాహెబు, కాంగ్రెసు సంఘముల స్నేహం మాదిరి అన్యోన్య మైత్రితో దినాలు సంవత్సరాలుగా వెళ్లదోస్తున్నారనీ వింటున్నాము.

★

## షోగ్గా ఉన్నందుకు నల్లవడ్లభత్యం.

మరొక ముసలిపెండ్లి గాథగూడా యీ సందర్భంలోనే వెళ్లడిస్తున్నా.

ఒక వయస్సు చెల్లిన బ్రాహ్మడు ఒక లేత కూనను రెండో పెండ్లికి చేసుకున్నాడు. అమ్మకు కులుకుప్రాయం వచ్చేటప్పటికి, అయ్యకు వణుకు ప్రాయం వచ్చింది. తన కంటెదుట జరిగే ఘోరాలను చూడలేక చావుచస్తూ ధనవంతుడైగూడా అభాగ్యకు రోజుగా సం॥ 1 కి 7 తూముల నల్లవడ్లు యివ్వవలసినట్లు వీల్‌నామాలో వ్రాశాడు. ఆయమ్మాయికి యీశిక్ష విధించేదానికంటే ఆ యమ్మాయి తల్లిదండ్రులకు నిష్కారుణగా ఏ దండన విధించినా బాగుండేది.

ఈలా ఉన్నది మన సంఘమర్యాద. స్త్రీలు చెడిపోతున్నారని ఒక ప్రక్క ఏడుస్తూ చెడుపోకలకు దారులుతీసే సన్నివేశాలను బహిష్కరించకపోతే ఏలా సంఘం బాగుపడుతుందో చెప్పండి!

★

## పోలారెడ్డి హాస్యం.

పాపం మూడు పెళ్లిళ్లు చేసుకున్న ఆముసలిపోలారెడ్డి కొంపలో నిత్యతగవులు పగవాడికన్నా వద్దురా బాబూ!

ఇక 5 పెళ్లిళ్లు చేసుకున్న అకాశీరెడ్డి వైభోగం అట్టాపోయి చూడండి!!!

# తడ తమాషాలు.

## తప్పొకరిది — శిక్షొకరికి.

మీకు కృష్ణమ్మకైనా నవుకరిచేసేది తమ్ముడు గోవిందసామే. అదివరం ఓవరసియ్యరు, అసిస్టెంటు యింజనీయరుకు తెలుసు. రెస్టుహౌసులో సామానులు పోయినవని వాచర్ను తొలగించి కొత్తవాణ్ణి పెట్టమన్నాడు యింజనీయరు. చివరకు జరిగిన శిక్ష, నామకార్థపు కృష్ణమ్మకే. ఎవడి జవాబు దారిలో సామానులు పోయినవో ఆ గోవిందసామికి అపాయింటు చేశారు. ఇది వెంకటగిరి రాజ్యం కాబట్టి అందరికీ అదే తిక్క ఉంటుందిదని వాపూహ.

★

## కొట్టిన కట్టెలేవి?


సూళూరుపేట సంతవేలూరురోడ్డు ప్రారంభంలో అడ్డమున్న చెట్లు చాలా కొట్టి కంట్రాక్టరు స్వాధీనంలో ఉన్నవి. ఎందువల్లనో అవి వేలం వేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా రు 5 లు ఓవరసియ్యర్ చేతంలో పట్టుకున్నారు. సరే! తడ రెస్టుహౌసు రిపేరిలో కొట్టిన కొమ్మలు వగైరా 7 బండ్లు వేలం వేయలేదు. ఏమిలేదు. అవి ఎట్లా పోయినట్లు? అవి ఎవరి చేతంలో పట్టుకున్నారు?

## ఎవరి బలవంతం.

4 వ పక్షకు టెండరువేసినవారిలో వల్లారెడ్డి వెంకట్రామనరెడ్డి గారికి అక్కరలేదు అని వ్రాసి యివ్వడానికి ఎవరి ప్రోత్సాహమో మీకు తెలుసా!

ప్రెసిడెంటు, యింజనీయరు విచారిస్తామంటే పత్రికద్వారా బైటపెడతా. నాకేంభయం.

—తడవాలా.




డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.



పుస్తకాలేగాదు షాపుసామానులు గూడ

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములేగాక షాపు సామానులు బటన్నులు, బ్లేడ్లు, బెల్టులు, సంచులు, సబ్బులు, క్లిప్పులు, ఫౌంటెన్ పెన్నులు, పాళీలు, మనిబర్సులు, ఫైల్సు, హోల్డర్లు, బేటరిలైట్లు, రిబ్బన్లు, గొడుగులు, అట్టలు, అన్నిరకముల ఆటవస్తువులు, అందమగు బొమ్మలు, కంటిఅద్దములు, అద్దములు, యివి, యివి యననేల షాపు సామానులన్నియు మావద్ద సరసమైన వెలలకు దొరకును. అన్నిరకములు టోకుధరలకే విక్రయించబడును. ఒకమారు మావద్ద కొన్న మా నమ్మకము మీకు తెలియును.

కృష్ణా అండ్ కో., బజారు, నెల్లూరు. } జి. సుబ్బారావు, ప్రొప్రైటరు.

## గండవరము దేవస్థాన విచారణ

---

జైటబట్ట బొక్కలు—
అగ్రిమెంటుకు కొన్నస్టాంపు మే 27
అగ్రిమెంటు వ్రాసినతేది మే 16
ఇంకా — ఇంకా—

---

ట్రస్టుబోర్డు అనుమతిలేక వడ్లకొట్లు కట్టుటకు మా నేజింగుట్రస్టీ శ్రీ వారంరెడ్డి చిన్న రాఘవరెడ్డిగారు ప్రారంభించుటకు కంట్రాక్టు యిచ్చినారు. ఈ విషయమై ట్రస్టుబోర్డు అనుమతి లేదనియు, సరియైన ఎస్టిమేటు లేదనియు, ఇతరకొట్లు యుండగా ప్రస్తుతం యింతకొట్లు అనవసరమనియు ఆక్షేపించుచు బోర్డువరకు ట్రస్టీగా యుండు బొమ్మా శేషురెడ్డి ఆక్షేపించగా బోర్డువారు స్టే ఆర్డరుఇచ్చిరి. మ్యానేజింగు ట్రస్టీ స్టే ఆర్డరును నిరాకరించి కట్టించుచుండినాడు. ఈ విషయమై విచారింప ప్రారంభించిరి. స్టే ఆర్డరును నిరాకరించుటకు సరియైన సంజాయిషి లేకపోయింది. కంట్రాక్టరుచే వ్రాయించుకొనిన అగ్రిమెంటు తనిఖీచేసిరి. టెండరు మే నెల తే 5 ది తీసుకొనబడినదనియు, తల్ ఫుల్ టెండరు పెట్టినవారు సరియైన ఎస్టిమేటు లేవనియు బిల్డింగు నిలుచుటకు సరియైన ఆధారం లేదనియు వదలుకొనివెళ్లిరి. తరువాత స్టే ఆర్డరు జూన్ నెల వచ్చునని వదంతి పుట్టినవెనుక అగ్రిమెంటు వేరొకనిచే వ్రాయించుకొని తొందర జేసిరని శేషురెడ్డి తెలిపిరి.

అగ్రిమెంటు స్టాంపు మే నెల 27 తేది కొనబడియుండినది. అగ్రిమెంటు మే నెల 16 తేది వ్రాయబడియున్నది. స్టాంపు కమీషనరు తీసుకొనిపోయిరి. లెక్కలలో కొత్త కంట్రాక్టరు డిపాజిట్టు మే నెల 31 తేది జమవ్రాసి యుండినది. మే నెల 31 తేదివరకు మాత్రమే జమాఖర్చులు వ్రాయబడియుండగా మే నెల 15 తేదిన జమవచ్చినట్లు 31 తేది వ్రాయబడినది. యీవిధముగా లెక్కలు తయారు చేయబడినదియు తనిఖీచేసి నోటుచేసుకొనిపోయిరి.

పై దేవాలయ పరిపాలనయందు యింకను అనేక లోపములున్నవనియు తెలుపబడినది. మరియొకమారు సావధానముగా తనిఖీచేయుదుమనిరి.

మేనేజింగు ట్రస్టీగారి కాలములో గత సంవత్సరం అక్టోబరు నెలలో కట్టిన కళ్యాణమంటపం పగిలిపోవుటను, హాస్టల్ బిల్డింగు పగిలిపోవుటయు తెలుపబడినది. అప్పటికే రాత్రి 9 ఘంటల కాలమైనందున మామిటకు పావకాశములేక వెళ్లిపోయిరి.

దేవస్థానముల పరిపాలనయందుగల లోపముల విషయము సరిచేయుటట్లుండ సృష్టింపబడిన లెక్కలు, అగ్రిమెంట్లు విషయమై బోర్డువారు తగుచర్య తీసుకొందురని గండవరం గ్రామస్థులు ఆశించుచున్నారు.

గండవరం గ్రామవాసి.

---

## అగ్నిప్రమాదం.

కరాచీలో ఒకచోట ప్రక్కనున్న గడ్డివాములోనుండి పుట్టిన అగ్నికి ప్రక్కనున్న ఒక గృహం పరశురామ ప్రీతిఅయింది. ఇంటిలో వుండిన సంసారాన్ని అతికష్టంమీద ప్రాణంతో వెలుపలకు చేర్చారు.

## ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘం

---

13.8.40 తేదీన, ఇదివరకు ప్రకటించబడ్డ ప్రకారం ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుసంఘ కార్యవర్గమువారు గొడవరంలో శ్రీ కె. వెంకటేశ్వర శర్మగారి అధ్యక్షతను సమావేశమయ్యారు. గతసభ యొక్క మినిట్సుచదువగా ఆమోదించిన పిమ్మట ఈ క్రింది తీర్మానాలు చేశారు.

రైతునాయకులు శ్రీ పుల్లెల శ్యామసుందరరావుగారి యొక్కయు, శ్రీ శనివారం సుబ్బారావుగారు, పులిగం వెంకటరెడ్డి, వేదాంతం కమలాదేవిగార్ల యొక్క అకాలమరణాలకు సంతాపం వెల్లడించారు. ఈ సంఘ కార్యవర్గ సభ్యులు వాగిసేని వెంకయ్యగారిపైన పెట్టినకేసు ఉపసంహరించుకోవలసినదని ప్రభుత్వమును తెలియచేశారు.

కిసాన్ నాయకులు శ్రీ రంగాగారి రెండవ కేసులో యివ్వబడ్డతీర్పును నిరసిస్తు వెంటనే ఆయనను విడుదలచేయాలని ప్రభుత్వమును తెలియజేసిరి. మందసా కేసులనుపసంహరించుకోవలెననిన్ని, సదరు సహాయనిధికి విరాళములనివ్వవలెననియు తీర్మానించారు.

ప్రభుత్వము గొత్తినాఖరీ రద్దుచేస్తు శాసనము చేసినందుకు సంతసము తెలియబరుస్తు దానిని పూర్తిగా అమలుజరుపవలెననిరి. ఏజన్సీ నాయకులు శ్రీ మర్రి రామయ్యగార్ని విడుదల చేయవలెనన్నారు.

కాంగ్రెసువారు దేశస్వాతంత్ర్యముకై పెట్టబోయే కార్యక్రమంలో జమీన్ రైతులు సంపూర్ణంగా పాల్గొని అవసరమగు త్యాగముచేయవలెననియు, ఈలోగా నిర్మాణ కార్యక్రమాన్ని సాగించవలెననియు హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుసంఘము యొక్క 3.వ నిబంధన ప్రకారము అధ్యక్షుడవైన నేను యీ సంఘముయొక్క కాలపరిమితిని, ప్రస్తుత పరిస్థితుల క్లిష్టత్వమునుబట్టి 17.9.40 లగాయితు పదిమాసములు పొడిగించితిననియు, యీలోగా ఎప్పుడైనా వీలయిన పరిస్థితులు కలిగినచో మహాసభ యేర్పాటు చేయబడుననియు, శ్రీ కె. వెం. శర్మగారు ప్రకటించారు.

అధ్యక్షులవారిని ప్రస్తుత పరిస్థితులలో సంఘము యొక్క కాలపరిమితిని పొడిగించాలని కోరారు. ప్రస్తుత జమీందారీలలోని పరిస్థితులను గూర్చియు, దేశ, ప్రాపంచిక పరిస్థితులను గూర్చియు సమాలోచనలు జరిగిన పిమ్మట ఈతీర్మానములు చేయబడ్డవి. కొండజాతులలో జరుగుచున్న నిర్మాణ కార్యక్రమమునవరలయు కట్టుబాట్లను గురించికూడా యోచించారు.

—ప్రచురణశాఖ.

---

## బంగారంబిళ్ళ.

బెజవాడ రైల్వేస్టేషనులో బండి ఆగినప్పుడు ఒకామె తనచంటిబిడ్డతో రైలెక్కుచుండగా బిడ్డమెడలోని బంగారు బిళ్ళను ఒకడు కత్తిరించుకుపోయాడు, మళ్లీ చిక్కడు ఆబిడ్డతల్లి చిరునామాను బెజవాడ స్టేషనుకు తెలిపితే బిళ్లకొనుకుతుంది.

---

## ఇంట్లోబాంబు

పంజాబు అసెంబ్లీలో మంత్రులపై బాంబులు విసరడానికి జరిగిన ప్రయత్నాలను గురించి ఒకరిపోనుయింటిని సోదాచేయుగా మందుదట్టించిన ఒకబాంబు దొరికింది, అతనిపాన్ను అరెస్టుచేశారు!

## గుండాల వెంకటసుబ్బారెడ్డి




ట్రేడ్ మార్కు



రిజిష్టరు 248

కాకర్ల కామాక్షయ్యగారి


## పక్షవాత నివారణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చెవుడు, తిమ్మెర్లు మొదలగు రోగములకు అసంఖ్యాకులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

యితరులు యిదేపేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్ మార్కు గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్లవారివీధి, కాళమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.




## ఆంధ్ర వేదములు

ఋగ్వేదము.


శ్రీ జంతుపల్లి మల్లయ్య శాస్త్రిగారు అనువాదకులు

ఇప్పటికి ఎనిమిది సంపుటములు ప్రతి 1కి 2.8.0.

అంతా భాగాలు చౌకగా ముద్రించబడ్డాయి.

దొరకు స్థలము— ట్రంకురోడ్డు-
నెల్లూరు.


అదే ఘంటానినాదం! శుభశకునం!! సిద్ధంగావుంది!!!
శాంతకుమారి
భానుమతి . రాజు
సుశీల . . . బేబిలక్ష్మి
హనుమంతరావు.
కుటుంబరావు.
ఆదినారాయణయ్య
'కార్యేషుదాసి
కరణేషుమంత్రి
శయనేషు రంభ
కుల ధర్మపత్ని'
దర్శకత్వం:
కనకవర్షం కురిపించిన
'బాలాజీ' నిర్మాత
బుకింగు వివరములకు: ఫేమస్ ఫిలిం సర్క్యూట్, నెల్లూరు.




*For Booking Apply to:*
**Saraswati Talkies Ltd.,**
BEZWADA.

*Branch-*
**GANDHINAGAR,**
BENGLORE.

Priner, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore,